క్లుప్తంగా

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్ : పట్టణంలోని దద్దనాల చెరువు కాలనీలో గల బేతేల్ గాస్పల్ చర్చిలో శనివారం క్రిస్టియన్ మైనార్టీ పాస్టర్స్ ఫెలోషిప్ నియోజకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శామ్యూల్ గుండు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జహోషాపాతు, వైస్ ప్రెసిడెంట్‌గా దాసు బాబు, కార్యదర్శిగా జాన్ పాల్, సహాయ కార్యదర్శిగా జీవన్ కుమార్, గౌరవ సలహాదారులుగా దేవసహాయం, శామ్యూల్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యులుగా రూబేను, కె.శ్రీను, మీడియా కన్వీనర్‌గా సత్యానందం, నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నతనియేల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షుడు గోవర్ధన్, సభ్యులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిళ్లు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గరిడేపల్లి : పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం దాతలు సహకారం అందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు మేకల రాజారావు అన్నారు. శనివారం మండలంలోని సర్వారం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, గుండ్రెడ్డి సైదిరెడ్డి, మాజీ సర్పంచ్ కర్నాటి నాగిరెడ్డి, గోవిందు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్ పర్సన్ సిద్ధం త్రివేణి, ఆవుల మహేష్, వెంకన్న, పాపారావు, రమేష్ పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు

నడిగూడెం : మండల కేంద్రంలో రైతులు సాగు చేసిన పంటల వివరాలను శనివారం స్థానిక వ్యవసాయ విస్తరణాధికారి పిచ్చయ్య నమోదు చేసుకున్నారు. 14 మంది రైతుల వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి వ్యవసాయ శాఖ నూతనంగా రూపొందించిన ఏఈఓ క్రాప్ బుకింగ్ యాప్‌లో పంటల వివరాలను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పుట్టా ఆదిలక్ష్మి, నక్క వెంకన్న, గండి మమత, జలగం శివకృష్ణ, రామకృష్ణ, సురగాని లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

టీపీటీయూ మండల కార్యవర్గం ఎన్నిక

మోతె : మండల కేంద్రంలో శనివారం టీపీటీయూ మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చుపల్లి శంకర్‌రావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంగెం వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా పెరుమళ్ల వీరబాబు, మహిళా కార్యదర్శిగా అనురాధ, కార్యవర్గ సభ్యులుగా మధుసూదన్ రావు, ముంత శ్రీనివాస్, అంజయ్య, గునగంటి కృష్ణలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి



విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న దాత, హెచ్‌ఎం

హుజూర్‌నగర్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని హుజూర్‌నగర్‌కు చెందిన పీహెచ్‌ఎస్‌ఎం దామెర అనంతలక్ష్మి, హెచ్‌ఎం బీరెల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం అనంతలక్ష్మి పుట్టిన రోజును పురస్కరించుకుని భర్త దామెర అనిల్ కుమార్ జ్ఞాపకార్థం స్థానిక క్యాంప్ హైస్కూల్ విద్యార్థులకు రూ 20వేల విలువ గల క్రీడా దుస్తులు, పాఠశాల కళా వేదికకు రూ.5 వేల విలువ చేసే బ్యాక్ గ్రౌండ్ కర్టన్, స్థానిక జీప్సీ అనాథ ఆశ్రమం పిల్లలకు రూ.10 వేల విలువ గల స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. కార్యక్రమంలో అన్నమయ్య భజన మండలి గౌరవ అధ్యక్షురాలు గుండా సుశీలమ్మ, చప్పిడి భిక్షం, సామాజిక కార్యకర్త ఆకుల రాము, భజన మండలి సభ్యులు రజిని, సరస్వతి, బద్రీనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణను ఉద్యమంగా తీసుకోవాలి



సీడ్ బాల్ పంపిణీ చేస్తున్న వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి

నేరేడుచర్ల : ప్రకృతి పరిరక్షణను ప్రతిఒక్కరూ ఉద్యమంగా తీసుకోవాలని వాసవీ క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, జోన్ చైర్ పర్సన్ వీరనవల్లి శ్రీలత అన్నారు. శనివారం నేరేడుచర్లలో వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో సపోటా, కుంకుడు తదితర మొక్కలు పెంచే సీడ్ బాల్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షుడు గెల్లి లక్ష్మినర్సింహారావు,లక్ష్మిప్రసన్న, కార్యదర్శులు జూలూరి అశోక్, చెరుకు కవిత, ట్రెజరరీ తాళ్లూరి శ్రీనివాస్, జ్యోతి, సభ్యులు రజిత, విజయలక్ష్మి, తేజు, శ్రీను, లోక్‌సాయి, సాయిలోకేష్, యశస్విని ఉన్నారు.

ఎనిమిదేళ్లుగా ఆగుతూ.. సాగుతూ

- వారం రోజుల నుంచి ముమ్మరంగా పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు
- ఇప్పటికైనా పూర్తిచేయాలని కోరుతున్న పోలీస్ సిబ్బంది, ప్రజలు



కొనసాగుతున్న పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు

చిలుకూరు : మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. గత వారం రోజులుగా పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పోలీస్‌స్టేషన్ భవనం నిర్మాణానికి 20 ఏళ్ల క్రితం ప్రభుత్వం స్థలం కేటాయించింది. 10 ఏళ్ల క్రితం నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయి. నిధులు మంజూరైన రెండేళ్లకు పనులు ప్రారంభించినా పునాది దశలోనే నిలిచిపోయాయి. 2020లో కరోనా సమయానికి ముందు తిరిగి పనులు ప్రారంభించి పిల్లర్ల దశ వరకు చేపట్టారు. కానీ బిల్లులు రాక సంబంధిత కాంట్రాక్టర్ మళ్లీ పనులు నిలిపివేశారు. దీంతో ఆనాడు నిలిచిపోయిన భవన నిర్మాణ పనులు తిరిగి ప్రస్తుతం ప్రారంభం అయ్యాయి. స్లాబ్ దశలో ఉన్నాయి. ఇప్పటికే ముగ్గురు కాంట్రాక్టర్లు మారారు. పనులకు రెండుసార్లు రీటెండర్లు వేశారు. అయితే నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్ ప్రస్తుతం ఉన్న పోలీస్‌స్టేషన్ భవనంకు ముందే ఉంటుంది. కావున పోలీసులు భవన నిర్మాణ పనులను నిత్యం పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తిచేసేలా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని పలువురు గ్రామస్తులు అంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఇప్పటికైనా పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణం పూర్తిచేయాలని పలువురు పోలీసులు కోరుతున్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు అందుకుంటున్న క్రీడాకారులు

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అండర్-14 నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల విజేతలకు శనివారం మండల విద్యాధికారి పుట్లూరి సత్యనారాయణరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఎల్. శ్రీనివాస్‌రావు బహుమతులు అందజేశారు. కాగా, మఠంపల్లి మండలం ప్రథమ, నేరేడుచర్ల ద్వితీయ స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, అరిబండి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వల్లంశెట్ల లచ్చయ్య, ఉపాధ్యాయులు రాఘవారెడ్డి, వెంకటేశ్వర్లు, గోపయ్య, సోమ సుందర్‌రావు, యాదయ్య, అనిల్‌కుమార్, సైదులు, లింగయ్య, నవీన్‌కుమార్, కోటమ్మ, నాగమణి, బాబా ఉన్నారు.

పరిశుభ్రతకు సహకరించాలి



27వ వార్డులో ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, సిబ్బంది

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలోని వీధుల పరిశుభ్రతకు ప్రజలు తమ వంతు సహకరించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, కమిషనర్ యాకుబ్‌పాషా అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో చెత్త , పిచ్చి మొక్కలను తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు. ర్యాలీ నిర్వహించారు. కౌన్సిలర్ ఎ.సతీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, అధికారులు, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

మారుమోగిన అయ్యప్ప నామస్మరణ



అయ్యప్పస్వామికి హారతినిస్తున్న అర్చకుడు



స్వామివారి దర్శనం కోసం బారులుదీరిన భక్తులు

నేరేడుచర్ల : ఓం శ్రీ స్వామియే.. శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణతో నేరేడుచర్లలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయం మారుమోగింది. వ్యాపారవేత్త కొణతం కృష్ణారెడ్డి విరాళంగా ఇచ్చిన భూమిలో అయ్యప్పస్వామి ఆలయం నిర్మించగా, శనివారం 41 రోజుల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఇరువంటి వెంకటరమణశర్మ, సత్యనారాయణ శర్మలు వేద మంత్రోత్సవాల మధ్య అయ్యప్పస్వామికి అభిషేకాలు చేశారు. గోపూజ, సామూహిక హోమం నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ శాశ్వత చైర్మన్ కొణతం కృష్ణారెడ్డి, గురుస్వామి శ్రీనివాస్‌లు పర్యవేక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్ పర్సన్ అలక సరిత, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొణతం చిన వెంకట్‌రెడ్డి, ఎస్ఐ రవీందర్‌నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, కౌన్సిలర్లు రణపంగ నాగయ్య, లలిత, నాగవేణి, నాయకులు యారవ సురేష్, నాగండ్ల శ్రీధర్, వెంకటరమణారెడ్డి, వీరయ్య, వెంకటేశ్వర్లు, పూర్ణచంద్రారెడ్డి, శ్రీను, లక్ష్మారెడ్డి, దుర్గారావు ఉన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న విద్యార్థులు

మునగాల : మండలంలోని గణపవరంనకు చెందిన పగిళ్ల మహేశ్వరి ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందింది. మహేశ్వరి స్థానిక మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థిని. ఆమె తల్లిదండ్రులు గతంలోనే మృతి చెందారు. దీంతో తమ్ముడు సాయిభార్గవ్‌తో కలిసి నాయనమ్మ వద్ద ఉండేది. మహేశ్వరి మృతితో సాయిభార్గవ్ జీవనం అగమ్యగోచరంగా మారింది. దీంతో సాయిభార్గవ్ విద్య కోసం శనివారం స్థానిక మోడల్‌స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థినులు రూ.ఆరువేల ఆర్థికసాయం అందజేశారు. అదేవిధంగా నర్సింహులగూడెంకు చెందిన జూలకంటి కిశోర్‌కుమార్ రూ.3వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మహేశ్వరి చిత్రపటం వద్ద విద్యార్థినులు నివాళులర్పించారు. విద్యార్థులు వైశాలి, హన్సిక, హారిక, సింధూ, రేవంత్, నిఖిల్, రోహిత్ ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



శ్రమదానం చేస్తున్న గ్రామప్రజలు

మునగాల : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించి తమమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని బరాఖత్‌గూడెం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ సూచించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం బరాఖత్‌గూడెంలో గ్రామ ప్రజలు శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా పచ్చదనం, పరిశుభ్రతపై గ్రామప్రజలకు ఎంపీడీఓ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవరం శ్వేత, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి



భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రధాన కూడలిలో శనివారం భగత్‌సింగ్ జయంతిని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, కొమ్మరాజు వెంకట్, జానయ్య, ఆవుల శ్రీను, శాంతయ్య, జానీ, వెంకటాచారి, ఉపేంద్రాచారి, దుర్గయ్య తదితరులు ఉన్నారు.

రేబిస్ వ్యాధిపై అవగాహన

కోదాడరూరల్ : ప్రపంచ రేబిస్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని క్రాంతి పాఠశాలలో విద్యార్థులకు కోదాడ ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ పెంపుడు జంతువులకు మూడు నెలలు నిండగానే రేబిస్ టీకాలు వేయించాలని అన్నారు. కాగా, పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేశారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు, తిపిరిశెట్టి రాజు, ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస్, సిబ్బంది చంద్రకళ, ప్రశాంత్ ఉన్నారు.

రైతులకు తక్కువ ధరకే ఎరువులు అందిస్తున్నాం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ద్వారా ఎరువులు, పురుగు మందులను తక్కువ ధరకు రైతులకు అందిస్తున్నామని చైర్మన్ జక్కుల నరేందర్ అన్నారు. శనివారం పీఏసీఎస్ కార్యాలయంలో అర్ధ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సంఘం లాభ నష్టాలు, రుణమాఫీ, రుణాల మంజూరు వివరా లను సంఘ సభ్యులకు వివరించారు. గోదాంలో ఎరువులు వరద ముంపునకు గురై జరిగిన ఆస్తినష్టం తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మి, మల్లమ్మ, శ్రీను, బ్రహ్మం, పద్మ, లచ్చిరాం, వెంకటేశ్వర్లు, సెక్రటరీ నరేందర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

కుల రహిత సమాజానికి ఉద్యమిద్దాం

కోదాడరూరల్ : కుల రహిత సమాజానికి ఉద్యమిద్దామని అరుణోదయ జిల్లా అధ్యక్షుడు ఉదయగిరి అన్నారు. కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 151వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలకు కుల వివక్షను రూపు మాపడంలో చిత్తశుద్ధిలేదని అన్నారు. పాలకులే ప్రజలను కులాలు, మతాల పేరుతో విభజించి ఓటు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో కామళ్ల సైదులు, మద్దెల ప్రతాప్, వెంకన్న, రజనీకుమార్, అనంతరావు, బొబ్బయ్య, శ్రీను ఉన్నారు.

ప్రోత్సాహక బడ్జెట్ విడుదల చేయాలి

మఠంపల్లి : కులాంతర వివాహాలు చేసుకున్న వారికి అందజేయాల్సిన ప్రోత్సాహకాల బడ్జెట్‌ను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కులాంతర వివాహాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యేలేటి ఆంజనేయులు కోరారు. శనివారం మఠంపల్లిలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడేళ్ల నుంచి ప్రతి జిల్లాలో 80 నుంచి 100 దరఖాస్తులు వచ్చాయని, కానీ నేటికీ లబ్ధిదారులకు ప్రోత్సాహకం అందించలేదని తెలిపారు.

కేసుల రాజీతో ఇరుపక్షాల విజయం

- సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్యాంకుమార్

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : కేసులను రాజీ చేసుకోవడంతో సత్వర న్యాయం పొందడంతో పాటు ఇరు పక్షాలకు విజయం లభించినట్లు అవుతుందని హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్‌లు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ న్యాయస్థాన ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి వారు మాట్లాడారు. లోక్ అదాలత్ విజయవంతానికి న్యాయవాదుల కృషి మరువలేనిదని అన్నారు. ఏళ్ల తరబడి తమ క్లయింట్ల తరపున వాదిస్తూ తమకు రావాల్సిన ఫీజ్ కోల్పోతున్నామని తెలిసినా ఆ కేసులను లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడానికి కక్షిదారులను ప్రోత్సహించి వారి త్యాగనిరతిని చాటుకున్నారని అన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించడంలో జిల్లాలో హుజూర్‌నగర్ న్యాయస్థానం గత నాలుగు దఫాలుగా ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. కాగా, ఈ లోక్ అదాలతో 900 క్రిమినల్ కేసులు, 16 సివిల్ కేసులు రాజీ కాగా వాటిని కొట్టి వేస్తూ న్యాయమూర్తులు తీర్పులు చెప్పారు. అలాగే వివిధ కేసులలో కక్షిదారులు రూ 18,85,950ల జరిమానాలు చెల్లించగా ఆ పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని వారు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కక్షిదారులకు మధ్యాహ్నం పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమాలలో బార్ అసోసియేషన్ కార్యదర్శి జక్కుల వీరయ్య, లోక్ అదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాసరావు, సైదా హుస్సేన్, కుక్కడపు బాలకృష్ణ, కమతం నాగార్జున, చల్లా కృష్ణయ్య, పాలేటి శ్రీనివాసరావు, ఏజీపీ నట్టే సత్యనారాయణ, మహిళా న్యాయవాదులు రేణుకా దేవి, రమాదేవి, దీపిక, సంధ్య, పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, న్యాయశాఖ సిబ్బంది, ఎక్సైజ్, పోలీస్ అధికారులు, పారా లీగల్ వలంటీర్లు, న్యాయసేవ అధికారిక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం



పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, అధికారులు

హుజూర్‌నగర్ : అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వం మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, సీడీపీఓ వెంకటలక్ష్మి, ఎస్ఐ ముత్తయ్య అన్నారు. శనివారం పట్టణంలోని వర్తక సంఘ భవనంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సోమమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయిలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అదేవిధంగా చిన్నారులకు అన్నప్రాసన చేశారు. అనంతరం డిగ్రీ కళాశాల విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు త్రివేణి, విజయ, సతీష్, గాయత్రి భాస్కర్, గంగరాజు, వైద్యాధికారి పుష్పలత, డాక్టర్ కళ్యాణి, సీహెచ్‌ఓ పద్మ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రవీందర్, ఏపీఎం స్వరూపరాణి, ప్రియదర్శిని, రామకృష్ణ, రవికుమార్, సెక్టార్ సూపర్‌వైజర్లు రేవతి, రమాదేవి, నిర్మల, వసంతలక్ష్మి, రాజ్యలక్ష్మి, యశోద, సునీత, ఉపేంద్రమ్మ, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ రాజేష్, వైద్య, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

తుది ఓటరు జాబితా ప్రదర్శన



మేళ్లచెరువులో ఓటరు జాబితా విడుదల చేస్తున్న ఎంపీడీఓ ఖాజా అస్గర్ అలీ

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఖాజా అస్గర్ అలీ ఓటరు జాబితాను శనివారం విడుదల చేశారు. మండలంలోని 16 గ్రామపంచాయతీల్లో ఓటరు జాబితాను వార్డుల వారీగా ప్రదర్శించారు.

నేరేడుచర్ల : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి విడుదల చేశారు. సిబ్బంది పాల్గొన్నారు.

మునగాల : మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో తుది ఓటరు జాబితా ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సిబ్బందితో కలిసి తుది ఓటరు జాబితా ప్రదర్శించి మాట్లాడారు.

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు రఘునాథపాలెం, చౌటపల్లి తదితర గ్రామ పంచాయతీల్లో శనివారం అధికారులు ఓటరు జాబితా ప్రదర్శించారు. వార్డుల వారీగా జాబితా అందుబాటులో ఉంచారు. కార్యదర్శులు లక్ష్మణ్‌నాయక్, ఎం.వెంకటేశ్వర్లు, జీపీఏలు పెదమట్టయ్య, చినమట్టయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు గోవిందమ్మ, రాములమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



నర్సింహులగూడెంలో మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

మునగాల : ప్రజా సమస్యలపై పోరాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా సీపీఎం నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని నర్సింహులగూడెంలో సీపీఎం గ్రామ శాఖ నాయకులు నరసయ్య, సొంపంగు నరసయ్య, మార హృదయమ్మల అధ్యక్షతన సీపీఎం గ్రామ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం గ్రామ శాఖ సీనియర్ నాయకుడు ఉయ్యాల లింగయ్య ఎర్ర జెండా ఎగురవేశారు. అనంతరం నాగార్జున్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద విధానాలతో దేశ పరిపాలనను అస్తవ్యస్తం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీల అమలు నత్తనడకన కొనసాగుతున్నాయన్నారు. అనంతరం సీపీఎం గ్రామ కమిటీ కార్యదర్శిగా జూలకంటి కొండారెడ్డి, కార్యదర్శులుగా మారం వెంకటరెడ్డి, మొగిలిచెర్ల సీతారాములు, బొంత స్వరూప, నందిపాటి శేఖర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి, మండల కార్యదర్శి చందా చంద్రయ్య, జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, వీరబోయిన వెంకన్న, బచ్చలకూరి స్వరాజ్యం, ఆరె.రామకృష్ణారెడ్డి, నాగయ్య, గుర్వయ్య, అచ్చయ్య కరుణాకర్‌రెడ్డి, రమేష్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ సమావేశంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని శ్రీనివాసపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండీ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలపై చర్చించారు. కాగా, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం రాజు గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలుపుకునిపోకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటూ నియంతలా వ్యవహరిస్తున్నాడని, అతడిని గ్రామ శాఖ నుంచి తొలగించాలని గ్రామానికి చెందిన కొందరు కార్యకర్తలు సమావేశంలో నాయకుల దృష్టికి తీసుకురావడంతో అక్కడ ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో ఇరు వార్గాల మధ్య తోపులాట జరిగింది. ఈక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడిపై కొందరు కార్యకర్తలు చేయి చేసుకున్నారు. అక్కడ ఘర్షణ వాతావరణం తలెత్తడంతో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కలుగజేసుకొని ఇరు వర్గాలను సర్ది చెప్పడంతో వాగ్వాదం సర్దుమణిగింది.

చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

మునగాల : వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ కోరారు. ఈమేరకు శనివారం స్థానిక తహసీల్దార్ వి.ఆంజనేయులుకు ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. వయో వృద్ధులైన తల్లిదండ్రులను తమ పిల్లలు సంరక్షించకపోవడంతో వారు బస్టాండ్లు, రోడ్ల వెంట భిక్షాటన చేస్తూ జీవించడంతో పాటు అనాథ ఆశ్రమాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రతిభ చూపిన విద్యార్థికి అభినందన

కోదాడరూరల్ : ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్‌లో శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి సాధిక్ మొదటి స్థానంలో నిలిచి కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ చేతుల మీదగా అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో సాధిక్‌ను ఎంఈఓ సలీం షరీఫ్, జిల్లా సైన్స్ అధికారి లాందేవరాజ్‌లు అభినందించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

గరిడేపల్లి : పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం ఆశ రమేష్ అన్నారు. మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన ముత్తినేని శ్రీనుకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును శనివారం అందజేశారు. కార్యక్రమంలో నేలపట్ల వెంకటేశ్వర్లు, బత్తిని రాంబాబు, చామకూరి గురుస్వామి, ప్రభాకర్, హుస్సేన్, వెంకన్న, నాగేశ్వరరావు, రమేష్, కిరణ్, మనోజ్, నరేష్, మనోజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తహసీల్దార్‌కు వీఆర్‌ఏల వినతి

మఠంపల్లి : 61 సంవత్సరాలు పైబడిన వీఆర్‌ఏల వారసులకు జీఓ నంబర్ 81, 85 ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వీఆర్‌ఏల సంఘం నాయకులు శనివారం మఠంపల్లి తహసీల్దార్ మంగా రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం సీనియర్ నాయకుడు అలీసాబ్, నాయకులు ఉన్నారు.

రేషన్ డీలర్ రాంరెడ్డికి నివాళి

మోతె : మండలంలోని తుమ్మగూడెం గ్రామంలో రేషన్ డీలర్ కొడకండ్ల రాంరెడ్డి(65) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని మండల రేషన్ డీలర్లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు కొరిపెల్లి విక్రమ్, నవిలె రామకోటయ్య, ప్రభాకర్, నర్సయ్య, సీతారాములు, నాయకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికురాలు మృతి

మఠంపల్లి : మండలంలోని హనుమంతులగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మల్టీ పర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న పగిడిమర్రి ఈదమ్మ (48) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈదమ్మ మృతదేహాన్ని సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రస్‌మియా, పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు సైదానాయక్‌లు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు ఇంటి రవి, దేవదానం, మోతీలాలు, సంతోషి, వెంకటమ్మ, అనిల్, వెంకటేశ్వర్లు, నరేష్, వీరబాబు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు. జజ

జిల్లా మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : సూర్యాపేటలో ఆదివారం నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా మహా సభను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల నాయకులు కోరారు. శనివారం చింతలపాలెం మండలం దొండపాడు హైస్కూల్‌లో మహాసభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం నాయకులు సైదులు, శ్రీనివాసచారి, హర్షవర్ధన్, రాజు, శ్రీనివాస్, సత్తిరెడ్డి, వెంకటరెడ్డి, రషీదుద్దీన్, వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా మహా సభలను విజయవంతం చేయాలి

గరిడేపల్లి : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించబోయే టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు బాణావత్ నాగేశ్వర్‌రావు కోరారు. శనివారం మండల కేంద్రంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిషోర్‌బాబు, రణబోతు రవీందర్, పిట్టా వీరస్వామి, సుందరి వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, సాయిలు, నాగేందర్, శోభన్, సునీల్ పాల్గొన్నారు.